సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502
ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

అక్టోబర్ 17, 2018

**అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, బస్తీ, (యు.పి) పై జరిమానా విధింపు.**

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 సెక్షన్ 47A(1) (c) రెడ్ విత్ సెక్షన్ 46 (4) (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) నిబంధనల ప్రకారం, భారతీయ రిజర్వు బ్యాంకు తమకు దఖలుపరచబడిన అధికారములతో, అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, బస్తీ, (యు.పి) పై, ఆర్బీఐ నుంచి ముందస్తు అనుమతి పొందకుండా ఆన్ సైట్ ఏటియం తెరవడం; ఎక్స్పోజర్ నియమాలు మరియు చట్టబద్ధమైన /ఇతర ఆంక్షలు – యూసీబిలకు ; కేవైసి/ఏ. యమ్. యల్ నియమాలు మరియు యూసీబిల పెట్టుబడులకు సంబంధించి ఆర్బీఐ జారీ చేసిన సూచనలు /నిబంధనలను బ్యాంక్ ఉల్లంఘించినందులకు ₹ 10.00 లక్షల (పది లక్షల రూపాయలు) నగదు జరిమానా విధించింది.

భారతీయ రిజర్వు బ్యాంకు జారీ చేసిన షోకాజ్ నోటీసుకు, బ్యాంక్ లిఖిత పూర్వక సమాధానం దాఖలు చేసింది. ఈ సందర్భంగా కేసు సంబంధిత నిజానిజాలు మరియు బ్యాంక్ ఇచ్చిన సమాధానం పరిశీలించిన తరువాత, ఈ ఉల్లంఘనలు నిరూపించబడినవై, అవి నగదు జరిమానా విధించదగినవేనని, భారతీయ రిజర్వు బ్యాంకు నిర్ధారణకు వచ్చినది.

**అజిత్ ప్రసాద్**
**అసిస్టెంట్** అడ్వైజర్

**పత్రికా ప్రకటన: 2018-2019/909**